TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 279 | శుక్రవారం 02-10-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

# షైదుబాయ్ ఘటన.. గొడ్డలితో దాడి చేశాడా?



కెప్టెన్ స్మిత్ మచ్చర్

వయసు: 39 | ఇద్దరు పిల్లలు




అపస్మారక స్థితిలోనూ.. ధైర్యం చూపిన మచ్చర్



విమానంలోనే డెంటిస్ట్ ప్రథమ చికిత్స



గాయాలున్నా... కాక్‌పిట్ డోర్ తెరిచారు

**ఫైదుబాయ్ విమానంలో కెప్టెన్‌పై చాడి**

పైదుబాయ్ మంటల్లో విమాన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై తీవ్ర దాడులు అయ్యాయి. తల, చేతులపై కత్తి గాయాలతో తీవ్ర రక్తస్రావం జరిగింది.



తర్వాత అపస్మారక స్థితికి వెళ్లారు



వయసు 39, ఇద్దరు పిల్లలు ఉన్నారని డెంటిస్ట్‌కు తెలిపారు



ల్యాండింగ్ తర్వాత సౌదీ వైద్య బృందం చికిత్స అందించింది

ఒక పైలట్.. వేలాది ప్రయాణికులకు భద్రత। ధైర్యం, బాధ్యత, సేవకు నిదర్శనం

పైలట్ ప్రాణాలకు ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

మచ్చర్ కుటుంబంతో ప్రధాని మోదీ మాట్లాడారు.

2లో



"మీ ధైర్యాన్ని దేశం ఎప్పటికీ మర్చిపోదు."

--- నరేంద్ర మోదీ

# ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్



హైదరాబాద్: దసరా పండుగ సమీపిస్తున్న వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటికి సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ ఆమోదం తెలిపింది. డీఏల వల్ల రాష్ట్రప్రభుత్వంపై రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ .. మంత్రి వర్గ నిర్ణయాలను మీడియా సమావేశంలో వివరించారు.

ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరిగిందని, నిన్న ఒక్కరోజే 19,892 మెగా వాట్ల విద్యుత్ వినియోగం జరిగిందన్నారు. నిన్నటితో వర్షాకాలం ముగిసినట్టు వాతావరణశాఖ తెలిపిందని, సగటున 17శాతం మేర తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరవు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ అత్యవసర నివేదిక సిద్ధం చేస్తోందని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక సిద్ధం చేశాక.. త్వరలో కేబినెట్ సమావేశమవుతుందన్నారు. ఎల్‌నినో పరిస్థితులపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 5,800 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయించినట్టు తెలిపారు. తెలంగాణ డిజిటల్ మీడియా అడ్వర్టైజ్‌మెంట్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. తొలిదశలో కోహెడ ఫ్రూట్ మార్కెట్‌కు రూ.650 కోట్లు మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని పొంగులేటి వివరించారు.

# 9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించాడు: మోదీ

## షైదుబాయ్ పైలట్ స్మిత్ మచ్చర్‌పై మోదీ ప్రశంసలు.

- ప్రాణాలకు తెగించి 174 మందిని కాపాడారు.
- 9/11 తరహా మారణహోమాన్ని నివారించారు: మోదీ.
- మచ్చర్ ధైర్యం, సమయస్ఫూర్తిని ప్రధాని కొనియాడారు.
- ఆయన దేశ గౌరవాన్ని పెంచారని మోదీ పేర్కొన్నారు.
- మచ్చర్ గతంలో స్పైస్‌జెట్‌లో 10 ఏళ్లు పనిచేశారు.
- మచ్చర్ ధైర్యసాహసాలను స్పైస్‌జెట్ ప్రశంసించింది.



ప్రాణాలకు తెగించి 174 మందిని కాపాడిన షైదుబాయ్ పైలట్, భారతీయుడు స్మిత్ మచ్చర్ పై అంతర్జాతీయంగా ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రధాని మోదీ మరోసారి ఆయన్ను కొనియాడారు. 9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించారని అభినందించారు. యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో మోదీ మాట్లాడారు.

"నిన్న జరిగిన ఘటనలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ అసాధారణ సహనం, సమయస్ఫూర్తి, ధైర్యంతో స్పందించారు. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్టుగా.. ఒక భారతీయుడు 9/11 తరహా మారణహోమాన్ని నివారించారు. ఆయన మన దేశ గౌరవాన్ని పెంచారు" అని ప్రధాని పేర్కొన్నారు.

**కెప్టెన్.. మీరు మా అందరికీ హీరో: స్పైస్‌జెట్**

షైదుబాయ్ విమానయాన సంస్థలో చేరకముందు.. మచ్చర్ స్పైస్‌జెట్‌లో విధులు నిర్వర్తించిన సంగతి తెలిసిందే. తాజా ఘటన నేపథ్యంలో స్పైస్‌జెట్ స్పందించింది. "షైదుబాయ్ విమానంలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ఎన్నో ప్రాణాలను కాపాడాయి. ఆయన స్పైస్‌జెట్‌లో 10 ఏళ్లపాటు పనిచేశారు.

పేజి 2లో ▶

# సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు:



2లో

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

# ఆస్తులపై విచారణకు సిద్ధమా?

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

- ఆస్తులపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణకు సిద్ధమా? అని కేటీఆర్ సవాల్
- రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే విచారణకు రావాలని డిమాండ్
- తప్పు తేలితే ఏ శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ వెల్లడి
- అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించిన డబ్బుతో 2006లో హోటల్ ఏర్పాటు
- ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని కేటీఆర్ తెలిపారు
- తన హోటళ్లకు రేవంత్ ఉచిత ప్రచారం చేశారని వ్యాఖ్య
- అఫిడవిట్‌లోని వివరాలనే రేవంత్ చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు
- రేవంత్ విద్యపై కేటీఆర్ విమర్శలు చేశారు




2లో

# వృద్ధుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది



- 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలు
- చేయూత పింఛన్ ద్వారా 15.60 లక్షల మందికి లబ్ధి
- వృద్ధాప్యంలో ఆర్థిక భారం పడకుండా పది లక్షల వరకు నగదు రహిత వైద్యం
- వృద్ధుల సంరక్షణ కోసం 1700 మందికి జెరియాట్రిక్ కేర్ వింగ్ లో

వృద్ధుల గౌరవం, భద్రత, ఆరోగ్యం, ఆర్థిక భరోసాకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. వృద్ధులు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రతి జిల్లాలో ప్రత్యేక అధికారిని నియమించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలు, వారి హక్కుల పరిరక్షణ,

పేజి 2లో ▶

# ఖైరతాబాద్‌లో పొరపాటున ఓడిపోయాం.. ఈసారి గెలుపు ఖాయం: కిషన్‌రెడ్డి



తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌తో భాజపాకు పొత్తు ఉండదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

2లో

# కరువు మండలాల గుర్తింపులో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేయాలి



2లో

# ఖైరతాబాద్ ఉపఎన్నికపై విజయారెడ్డి పిటిషన్..

## విచారణ వాయిదా



2లో

# సంపాదకీయం

## అభిశంసనకు సరిపడే దుర్వినియోగం!

అభిశంసనకు అర్హుడు అయ్యేందుకు ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధానాధికారి ఇంకెంత అనుచితంగా వ్యవహరించాలి? ఈ ఏడాది తొలినాళ్లలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అభిశంసన తీర్మానాన్ని సమర్థిస్తూ ఆరు నెలల క్రితం ఇదే కాలమ్ ('సీఈసీ అభిశంసన అవివేకమా?' మార్చి 19)లో నేను అడిగిన ప్రశ్న అది. నేను పొరపడ్డాను. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తీరు తెన్నులపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్ సంధూ, వివేక్ జోషీల మధ్య నెలకొన్న అభిప్రాయ భేదాల గురించి 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇటీవల ప్రచురించిన ఒక పరిశోధనాత్మక కథనాన్ని చదివితే మీరూ, నేనూ ఊహించిన దానికంటే ఎక్కువగా వారు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడగలరని, పాల్పడ్డారని విశదమవుతుంది. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే ఈసీఐ సెప్టెంబర్ 26న స్వయంగా విడుదల చేసిన పత్రికా ప్రకటన (ప్రెస్‌నోట్) వాటిని పూర్తిగా తొలగిస్తుంది. ఈ ఈసీఐ ప్రెస్‌నోట్ అర్థం ఎన్నికల కమిషనర్లు తాము చేసిన తప్పులను స్వయంగా ఒప్పుకోవడమే. సీఈసీ జ్ఞానేశ్‌ను అభిశంసించేందుకు ఆ ప్రెస్‌నోట్‌లో చట్టపరమైన ఆధారాలు ఉన్నాయి. ఆ నోట్‌ను ఆమోదించిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లను తొలగించేందుకు కూడా దానిలో చట్టపరమైన ఆధారాలు బలంగా ఉన్నాయి.

ఎన్నికల కమిషన్ అధికారాలకు సంబంధించిన రాజ్యాంగ అధికరణ 324(5) ప్రకారం, సుప్రీంకోర్టు న్యాయమూర్తిని పదవి నుంచి తొలగించేందుకు అనుసరించే పద్ధతినే సీఈసీని పదవి నుంచి తొలగించే సందర్భంలో పాటించాలి. అధికరణ 124(4) ప్రకారం 'దుష్ప్రవర్తన, అసమర్థత' అనే కారణాలు కాకుండా మరే కారణంతోనూ సీఈసీని తొలగించడానికి వీలు లేదు. సీఈసీ అభిశంసనకు 'నేరపూరిత స్వభావాన్ని' నిరూపించాల్సిన అవసరం లేదు. అయితే దుష్ప్రవర్తన, అసమర్థత అనేవి సాధారణ పొరపాటుకు, సదుద్దేశంతో పాల్పడిన తప్పుకు వర్తించవు. మరింత స్పష్టంగా చెప్పాలంటే సీఈసీ లాంటి అత్యున్నత పదవికి సంబంధించిన ప్రాథమిక బాధ్యతలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తూ తీవ్ర అక్రమాలకు పాల్పడిన సందర్భాలలో మాత్రమే అభిశంసన ప్రక్రియ చేపట్టాలి.

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం పూర్తి బాధ్యత వహించాలని, ఇందుకు ఆ రాజ్యాంగ సంస్థ అధికారంలో ఉన్నవారి ప్రభావాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్రంగా పనిచేయాలని అనూప్‌బరన్‌వాల్ కేసులో సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బెంగళూరు న్యాయ ప్రవర్తనా నియమాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవల్సిన అవసరమున్నది. అవి: స్వతంత్రత, నిష్పాక్షికత, నిజాయితీ, సముచిత ప్రవర్తన, సామర్థ్యం, శ్రద్ధ. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు ఈ సుగుణాలు ఉన్నాయని ఎవరైనా అనగలరా? ఘోర పక్షపాతం, అనౌచిత్యం, మూకుమ్మడిగా ఓట్ల తొలగింపునకు అధికారాల దుర్వినియోగం ప్రాతిపదికన సీఈసీ అభిశంసన న్యాయబద్ధమేనని గతంలో నేను గట్టిగా వాదించాను. ఇప్పుడు సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు వ్యతిరేకంగా వాదించేందుకు వారు ఉద్దేశపూర్వకంగా పాల్పడిన మరిన్ని చట్ట ఉల్లంఘనలను మనం ప్రస్తావించవచ్చు.

ఈసీఐ పత్రికా ప్రకటన మొదటి పేరాలోని 6వ అంశం ఇలా ఉంది: 'ఎన్నికల సంఘం ఇకపై తన సమస్త సమావేశాలకు ముందే సంబంధిత అధికారులు అందరికీ సమావేశ అజెండాను లిఖితపూర్వకంగా తెలియజేస్తుంది. సమావేశంలో చర్చల, నిర్ణయాల వివరాలను నమోదు చేసి వాటిని అధికారికంగా విడుదల చేస్తుంది.' విస్మయం కలిగించే విషయమిది. ఎందుకని? గత ఏడాది కాలంగా ఎన్నికల సంఘం సమావేశాలకు సంబంధించి ఎప్పుడూ ఎలాంటి అజెండాను లిఖితపూర్వకంగా తెలియజేయడం గానీ, సమావేశంలో చర్చల, నిర్ణయాల నివేదికను అందించడంగానీ జరగనే లేదన్నది ఈ ఏడాది ఏప్రిల్ 16న ఎన్నికల కమిషనర్ వివేక్ జోషీ లేవనెత్తిన అభ్యంతరాలలో ఒకటి అని ఎక్స్‌ప్రెస్ కథనం వెల్లడించిన నేపథ్యంలో పై ఉద్ఘాటనను ఎలా అర్థం చేసుకోవాలి? ఇప్పటిదాకా విధుల నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా జరగలేదని ఈసీఐ స్వయంగా ఒప్పుకున్నదని మనం భావించక తప్పదు. రాజ్యాంగబద్ధ సంస్థ వ్యవహరణ తీరు ఇలా ఉండడం సమంజసమేనా?

సరే, ఆయా సమావేశాలలో చర్చల వివరాలను అధికారికంగా వెల్లడిస్తే తప్ప, ఎన్నికల సంఘం తీసుకున్న కీలక నిర్ణయాలకు, మరీ ముఖ్యంగా సర్‌కు సంబంధించిన వాటికి న్యాయబద్ధమైన ఆధారాలు లేవని మనం విశ్వసించక తప్పదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఈసీఐ చట్టవిరుద్ధంగా వ్యవహరించింది. 'ఏకగ్రీవం'గా నిర్ణయం తీసుకుని, జారీ చేశామని ఎన్నికల కమిషనర్లు ముగ్గురూ ఇప్పుడు 'ముక్తకంఠం'తో చెబుతున్న సర్ సంబంధిత మూడు ఉత్తర్వులు చట్ట విరుద్ధమైనవే అవుతాయి. ఎన్నికల కమిషనర్లు ముగ్గురూ అప్పుడైనా, ఇప్పుడైనా ఆ ఉత్తర్వులతో ఏకీభవిస్తున్నారా లేదా అన్నది ఇక్కడ ప్రశ్నకాదు. ఆ ఉత్తర్వులను ప్రకటించి, అమలుపరచడానికి ముందే, వాటికి సంబంధించిన నిర్ణయాన్ని ముగ్గురూ కలిసికట్టుగా ప్రతిపాదించి, చర్చించి, అంగీకరించి నమోదు చేశారా అన్నదే అసలు ప్రశ్న. ఇలా జరిగినట్టు ఆధారాలు లేనందున ఎన్నికల సంఘం రాజ్యాంగ విహితంగా వ్యవహరించలేదని మనం భావించక తప్పదు. ఒక అత్యున్నత రాజ్యాంగ సంస్థ చట్టబద్ధ నిబంధనలను నిర్లక్ష్యం చేయడం గర్హనీయం కాదా?

ఈసీఐ పత్రికా ప్రకటన ఫామ్ 6లో చేసిన మార్పుల గురించి ప్రస్తావించింది. కొత్తగా ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫామ్ 6లో ఎలాంటి ప్రాథమిక మార్పులు చేయలేదని ఈసీఐ పేర్కొంది. అయితే ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్న పౌరుడి బంధువుల వివరాలు పాత సర్‌లో ఉన్నాయో లేవో తెలుసుకునేందుకే ఒక అనుబంధ పత్రాన్ని చేర్చామని ఈసీఐ తెలిపింది. ఇంతవరకూ బాగానే ఉంది గానీ, ఈ మార్పును సుప్రీంకోర్టు సమర్థించిందని ఈసీఐ ప్రెస్‌నోట్ పేర్కొంది. న్యాయశాస్త్ర వ్యవహారాల వ్యాఖ్యాతలు పలువురు ఈ విషయంలో ఈసీఐతో ఏకీభవించలేదు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఎన్నికల సంఘం తప్పుగా అన్వయించిందని న్యాయ నిపుణులు ఎత్తిచూపారు.

సర్ ప్రక్రియ అమలులో లేని సమయం (నాన్-- సర్ పీరియడ్)లో అసలు ఫామ్ 6ను ఉపయోగించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఈసీఐ పత్రికా ప్రకటన పేర్కొంది. చట్టబద్ధమైన ఫామ్ 6లో చేసిన మార్పు 'అనధికారికం, చట్ట విరుద్ధం' అని ఎన్నికల కమిషనర్లు సంధూ, జోషీలు లేవనెత్తిన అభ్యంతరాలకు ప్రతిస్పందనగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అనిపిస్తుంది. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి? కమిషన్ సభ్యులే ఆక్షేపించిన తరువాత కూడా ఎన్నికల సంఘం సవరించిన ఫామ్ 6ను ఇప్పటివరకు ఉపయోగించడం చట్ట ఉల్లంఘనగా అంగీకరించడమే అవుతుందని భావించక తప్పదు.

ఎన్నికల కమిషన్‌లోని ఇద్దరు సభ్యుల అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకుని జుజ×చీజు వ్యవస్థ చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా ఉందా లేదా అనే విషయాన్ని సమగ్రంగా పరిశీలించేందుకు ఒక నిపుణుల కమిటీ నేర్పాటు చేయాలని ఈసీఐ ప్రతిపాదించింది. దీని అర్థం.. చేసిన మరో తప్పును వారు అంగీకరించడమే. ఇది దిగ్భ్రాంతికరమైన అంగీకారం. 13 కోట్ల మందికి పైగా ఓటర్ల పేర్లను ఓటర్ జాబితాల నుంచి తొలగించేందుకు ఇప్పటివరకు ఉపయోగించిన ఆన్‌లైన్ పోర్టల్, సాఫ్ట్‌వేర్ చట్టానికి అనుగుణంగా ఉన్నవేనా అనే విషయాన్ని ఎన్నికల సంఘం ఇప్పటికీ కచ్చితంగా చెప్పలేకపోతోంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం ఆ డిజిటల్ వ్యవస్థ చట్టానికి అనుగుణంగా లేదని ఎన్నికల కమిషనర్లు ఇరువురూ గట్టిగా భావించారు. ఓటర్ జాబితాలలో పేర్లను చేర్చడానికి లేదా తొలగించడానికి చట్టబద్ధమైన అధికారాలు ఉన్న ఈఆర్‌ఓలతో సహా ఫీల్డ్ అధికారులకు మరిన్ని వెసులుబాట్లు కల్పిస్తామని ఈసీఐ ప్రెస్‌నోట్ హామీ ఇచ్చింది. అయితే ఈ వ్యవస్థ నుంచి తమను పక్కన పెట్టారని ఈఆర్‌ఓలు తదితరులు పదే పదే ఫిర్యాదులు చేశారన్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. అయినా ఈసీఐ ప్రెస్‌నోట్ ప్రకారం విధుల నిర్వహణలో వారికి న్యాయబద్ధమైన పూర్తి అధికారాలు కాకుండా కొన్ని వెసులుబాట్లు మాత్రమే లభిస్తాయి!

ఎన్నికల సంఘం ప్రెస్‌నోట్‌లో లేని ఒక విషయాన్ని ప్రస్తావిస్తాను: బెంగాల్‌లో ఓటర్ జాబితాలలో తమ పేర్లను తిరిగి చేర్పించుకోవడంలో సఫలమైన 16లక్షల మంది ఓటర్లకు వ్యతిరేకంగా అప్పీళు దాఖలు చేసేందుకు అధికారం ఇచ్చింది ఎవరు? ఇది చట్ట ఉల్లంఘన అనడంలో ఎవరికీ రవ్వంత సందేహం కూడా ఉండదు. కనుకనే కాబోలు, ఈ అంశాన్ని పత్రికా ప్రకటనలో ప్రస్తావించడం తమకు మరింత కళంకం తెచ్చుకోవడమేనని ఎన్నికల సంఘం భావించి ఉంటుంది.

ప్రజా ప్రాతినిధ్య చట్టం--1950లోని సెక్షన్ 32(1)ని మనం తెలుసుకోవల్సిన అవసరమున్నది. ఓటర్ జాబితాలను రూపొందించే విధులలో పాల్గొనే ఏ ఎన్నికల అధికారి అయినా తగిన కారణం లేకుండా తన విధ్యుక్తధర్మ నిర్వహణలో తప్పు చేయడం, లోపభూయిష్ఠంగా బాధ్యతలు నిర్వహించడం నేరం కిందకు వస్తుందని ఆ సెక్షన్ స్పష్టం చేసింది. ఈ దృష్ట్యా ఎన్నికల సంఘం మొత్తం --ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు-- గా అటువంటి నేరానికి పాల్పడలేదా అని మీరు ప్రశ్నించుకోవాలి.

## కరువు మండలాల గుర్తింపులో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేయాలి

మొదటి పేజీ తరువాయి

**వర్షాభావ పరిస్థితులపై రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని, కరువు మండలాల ప్రతిపాదనలకు అవసరమైన సమాచారాన్ని అందించాలి: మంత్రి తుమ్మలలి**

**ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు 100 శాతం కేంద్రం కొనుగోలు చేయాలి**

**ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా కేంద్రం చిత్తశుద్ధి చూపించాలి: మంత్రి తుమ్మల**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రాంతాలను గుర్తించి, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని మండలం యూనిట్‌గా కరువు మండలాల ప్రతిపాదనలకు డిపార్ట్ మెంట్ సేకరించిన సమాచారాన్ని వారికి అందచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కేంద్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కరువు నిర్వహణ మార్గదర్శకాల ప్రకారం కేవలం వర్షపాతం లోటును మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా, వర్షపాతం వ్యత్యాసం, ఎస్పీఐ
పొడి కాలం, విత్తిన విస్తీర్ణం, ఎన్డీవీ /ఎన్డీడబ్ల్యూవీ , వీసీఐ , నేల తేమ, రిజర్వాయర్ నిల్వలు, భూగర్భజల పరిస్థితులు, ప్రవాహ జలాలు, పశుగ్రాసం, తాగునీరు, ఉపాధి, వలసలు తదితర అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీనికి గాను వ్యవసాయశాఖ ద్వారా అందించాల్సిన నివేదికలను వారికి ఇవ్వాల్సిందిగా మంత్రి ఆదేశించారు. కరువు తీవ్రతను బహుళ సూచికల ఆధారంగా అంచనా వేసి, అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలనతో పంట నష్టాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు.

సాధారణ వర్షపాతంతో పోలిస్తే 20 నుంచి 59 శాతం లోటు ఉంటే లోటు వర్షపాతంగా, 60 నుంచి 99 శాతం లోటు ఉంటే భారీ లోటుగా, వర్షం పూర్తిగా లేకపోతే అత్యంత తీవ్రమైన పరిస్థితిగా పరిగణించాలని కరువు నిర్వహణ మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. అదే విధంగా, సాగు విస్తీర్ణం సాధారణంతో పోలిస్తే 85 శాతం కంటే తక్కువగా ఉండటం కరువు పరిస్థితికి, 75 శాతం లేదా అంతకంటే తక్కువగా ఉండటం తీవ్రమైన కరువు పరిస్థితికి సూచికగా పరిగణించాలని పేర్కొన్నట్లు మంత్రి తెలిపారు.

మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ 100 శాతం కొనుగోలు చేయాలి -- కేంద్రానికి మంత్రి తుమ్మల సూచన

మద్ధతు ధర ప్రకటించడంతో కేంద్రం బాధ్యత అయిపోదని, ఆ మద్ధతు ధర ప్రతి రైతుకు అందేలా చూడటం కూడా కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యతే అని మంత్రి తుమ్మల అన్నారు. నిన్న కేంద్ర కేబినెట్ రబీ మార్కెటింగ్ సీజన్ 2027-28కు సంబంధించి కనీస మద్దతు ధరలను పెంచింది. ఇందులో కుసుమ పంటకు క్వింటాల్‌కు రూ.675, రేప్‌సీడ్--ఆవాలకు రూ.413, మసూర్‌కు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 చొప్పున పెంపు ప్రకటించింది.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పిఎస్‌ఎస్ లో ఆయా రాష్ట్రాలలో సాగవుతున్న పప్పుధాన్యాలు, నూనెగింజల మొత్తం ఉత్పత్తిలో నాఫెడ్ ద్వారా కేవలం 25 శాతం మాత్రమే సేకరిస్తుందని, అలా కాకుండా ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వాతావరణ మార్పుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. మద్దతు ధర ప్రకటించడం మాత్రమే కాకుండా, రైతు పండించిన పంటను ఆ ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చిత్తశుద్ధితో కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రకటించిన మద్ధతు ధరకు 100 శాతం పంటల సేకరణ జరిగినప్పుడే రైతులకు కలుగుతుందని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, మార్కెటింగ్ ఎండి రాహుల్ రాజ్ హార్టికల్చర్ ఎండి యాస్మిన్ బాషా పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై విజయారెడ్డి పిటిషన్..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఖైరతాబాద్ ఉప ఎన్నిక అంశంలో మాజీ మంత్రి పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు లో విచారణ జరిగింది. అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ విజయారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దానం నాగేందర్ ఎన్నికపై 2024లో పిటిషన్ వేశామని కోర్టుకు తెలిపారు. అఫిడవిట్‌లో దానం తప్పుడు సమాచారం ఇచ్చారని.. ఆ పిటిషన్ ప్రస్తుతం విచారణ దశలో ఉందని విజయారెడ్డి తరఫు న్యాయవాది చెప్పారు. గతంలో వేసిన పిటిషన్‌పై తీర్పు వచ్చే వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆదేశించాలని విజయారెడ్డి కోరారు.

## వృద్ధుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదుల పరిష్కారాన్ని జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రవీంద్రభారతిలో రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులు, వయో వృద్ధులు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా అలాగే సహచర
బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి 1990 డిసెంబర్ 14న తీర్మానం 45/106 ద్వారా అక్టోబర్ 1ను అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. వృద్ధుల సేవలను గుర్తించడం, వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్న సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 3.53 కోట్ల జనాభాలో 32.69 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, వృద్ధుల సంక్షేమంపై అవగాహన పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారోత్సవాలు నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లాల వారీగా వివిధ అవగాహన, వైద్య, సామాజిక కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలిపారు

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా పిల్లల్లో బాధ్యత పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. తల్లిదండ్రుల పోషణ, సంరక్షణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను సమర్థంగా అమలు చేస్తూ వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలులి

వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 30 డే కేర్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.ఆయా కేంద్రాల్లో పౌష్టికాహారం, వైద్య సేవలు, ఆటలు, వినోద కార్యక్రమాలను ఉచితంగా అందిస్తున్నారనీ వివరించారు. వృద్ధుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహణ ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియను సులభతరం చేశారు. గత ఏడాది నిర్వహణ ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో దాఖలైన 409 అప్పీళ్లలో 234 పరిష్కరించారనీ తెలిపారు.

తల్లిదండ్రులను నిరాదరించిన పిల్లల నుంచి ఆస్తిని తిరిగి తల్లిదండ్రుల పేరున బదలాయించేందుకు కలెక్టర్ల ఆధ్వర్యంలోని అథారిటీల వద్ద 209 కేసులు నమోదుకాగా 135 పరిష్కరించారనీ అప్పిలేట్ అథారిటీ వద్ద నమోదైన 18 అప్పీళ్లలో 15 పరిష్కరించడం జరిగిందని వివరించారు

**14567కు ఫోన్ చేస్తే చేయూత**

వృద్ధులకు అత్యవసర సమయంలో సహాయం అందించేందుకు 14567 టోల్‌ఫ్రీ ఎల్డర్ లైన్

## స్పైదుబాయ్ ఘటన.. గొడ్డలితో దాడి చేశాడా?

మొదటి పేజీ తరువాయి

స్పైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో భారత పైలట్ స్మిత్ మచ్చర్‌పై కో-పైలట్ దాడి చేసిన ఘటనలో అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. పైలట్‌పై దాడికి కత్తిని వాడినట్లు తొలుత కథనాలు వచ్చాయి. దీంతో పదునైన ఆయుధం కాక్‌పిట్‌లోకి ఎలా వచ్చిందనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో దర్యాప్తు చేస్తున్న అధికారులు.. దాడికి కత్తి ఉపయోగించలేదని, క్రాష్ యాక్స్‌ను వాడి ఉంటాడని భావిస్తున్నారు.

పైలట్‌పై దాడి చేసేందుకు కో-పైలట్ బయట నుంచి ఎలాంటి ఆయుధం తేలేదని దర్యాప్తు అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. కాక్‌పిట్‌లో ఉండే గొడ్డలి మాదిరి పదునైన పరికరంతోనే దాడి చేసినట్లు భావిస్తున్నారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

కాక్‌పిట్‌లో ఎందుకు ఉంది?

అంతర్జాతీయ విమానయాన నిబంధనల ప్రకారం.. ఈ క్రాష్ యాక్స్ (ఎత్తీఖంష్ట్ర ఖఇవ శీతీ టఅతీవ ఖఇవ) పరికరాన్ని విమాన తయారీ సమయంలో ఫ్యాక్టరీలోనే అమర్చుతారు. అత్యవసర భద్రతా పరికరాల్లో ఒకటైన దీనిని ప్రతి వాణిజ్య విమానంలో తప్పనిసరిగా ఉంచుతారు. విమానం కూలిపోయిన సందర్భాల్లో లేదా ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో తలుపులు జామ్ అయినప్పుడు.. అత్యవసర మార్గం ఏర్పాటు చేసేందుకు దీనిని ఉపయోగిస్తారు. ప్రయాణికులకు కాకుండా పైలట్లు, సిబ్బందికి మాత్రమే అందుబాటులో ఉండేలా భద్రపరుస్తారు. గతంలో దీనిని మెయిన్ క్యాబిన్‌లోనే ఉంచేవారు. కానీ, అమెరికాలో 9/11 ఉగ్రదాడి తర్వాత (ప్రయాణికులకు అందుబాటులో ఉండకుండా) నుంచి భద్రతా కారణాల దృష్ట్యా కాక్‌పిట్‌లోకి మార్చారు.

## 9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించాడు: మోదీ

మొదటి పేజీ తరువాయి

ఆయన ధైర్యం, నిస్వార్థ సేవ.. స్పైస్‌జెట్‌లో మేము అమూల్యంగా భావించే విలువలకు నిజమైన ప్రతిరూపం. ఆయన త్వరగా కోలుకోవాలని మేం కోరుకుంటున్నాం. కెప్టెన్.. మీరు మా అందరికీ హీరో" అని ఎయిర్‌లైన్ కొనియాడింది.

## ఆస్తులపై విచారణకు సిద్ధమా?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాతల కాలం నుంచి మా ఆస్తులు, మీ ఆస్తులపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణకు సిద్ధమా? అని కేటీఆర్ సవాల్ విసిరారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు రావాలని డిమాండ్ చేశారు. తమది తప్పని తేలితే ఏ శిక్షకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.

"నా బండారం బయటపెడతానని రేవంత్‌రెడ్డి నిన్న సిరిసిల్ల వెళ్లారు. శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్టు కాంగ్రెస్ నేతలు వెళ్లారు. అంతమంది పోలీసులు ఎందుకు.. అరెస్టులు ఎందుకు? నిన్న సీఎం సభలో పోలీసులు తప్ప ఎవరూ లేరు. మా తాతకు వందల ఎకరాలు ఉండేవి. కేసీఆర్ ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, కేంద్రమంత్రి, డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. అమెరికాలో ఆరేళ్లు ఉద్యోగం చేశాను.. ఎంతో కొంత సంపాదించా. ఆ డబ్బులతో 2006లో ఒక హోటల్ పెట్టాను. నాడు ఒక హోటల్ పెడితే.. ఇప్పుడు మూడు హోటళ్లు అయ్యాయి. నేను రాజకీయాల్లో లేకపోయుంటే.. పది హోటళ్లు చేసేవాడిని. నా హోటళ్లకు రేవంత్‌రెడ్డి నిన్న ఫ్రీ పబ్లిసిటీ ఇచ్చారు. అమెరికాలో ఎవరి పనులు వారే చేసుకుంటారు. బాత్‌రూమ్‌లు కడుక్కుంటే తప్పా? నేను అఫిడవిట్‌లో పెట్టిన సమాచారాన్నే.. నిన్న రేవంత్‌రెడ్డి చెప్పారు. మా నాన్న చదివించారు.. చదువుకున్నా.. రేవంత్‌రెడ్డికి చదువు రాలేదు. ఎవరైనా డిగ్రీ మూడేళ్లు చదువుతారు.. రేవంత్‌రెడ్డి 8 ఏళ్లు చదివారు" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. 65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని, 54 లక్షల మందిని తుది జాబితాలోకి తీసుకున్నామని వెల్లడించారు.

"ఖైరతాబాద్ నియోజకవర్గంలో 80వేల మందికి నోటీసులు ఇచ్చాం. నోటీసులు అందుకున్న వారిలో 20శాతం మంది సమాధానాలు ఇచ్చారు. నోటీసులు అందిన వారి ఇళ్ల వద్దకే బీఎల్‌వోలు వెళ్లి సంబంధిత పత్రాలు తీసుకుంటారు. నోటీసులు అందిన కుటుంబ సభ్యులు అందరూ ఉండాల్సిన పనిలేదు.. ఒక్కరే మిగిలిన కుటుంబ సభ్యుల వివరాలు ఇస్తే సరిపోతుంది. సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు" అని సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

## ఖైరతాబాద్‌లో పొరపాటున ఓడిపోయాం.. ఈసారి గెలుపు ఖాయం: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్‌తో భాజపాకు పొత్తు ఉండదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

"యాదాద్రి థర్మల్ ప్లాంట్ కోల్ లింకేజీకి సంబంధించి సానుకూల నిర్ణయం తీసుకుంటాం. సింగరేణిలో ఉన్న బొగ్గును వినియోగించుకునేలా యాదాద్రి థర్మల్ ప్లాంట్ ఎందుకు నిర్మించలేదో సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలి. ఖైరతాబాద్‌లో గతంలో పొరపాటున ఓడిపోయాం. ఇప్పుడు భాజపా గెలుపు ఖాయం. భాజపా ఓటు చోరీ చేయదు.. ప్రజల హృదయాలు మాత్రమే చోరీ చేస్తుంది. దేశ రాజకీయాల్లో మార్పు వస్తుందని రాహుల్‌గాంధీ చెబుతున్నారు. ప్రతిపక్ష నేత పదవి వేరొకరికి ఇస్తారేమో. దేశంలో మార్పు ప్రజల చేతుల్లో ఉంటుంది.. రాహుల్ గాంధీ చేతిలో కాదు. రాజ్యాంగ బద్ధ సంస్థలతో పాటు భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్‌ను ఆయన విమర్శిస్తున్నారు.

హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా సీఎం వ్యాఖ్యలు

'సర్' విషయంలో హైదరాబాద్‌లో ఏం తప్పు జరిగిందో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నుంచి 8 మంది ఎంపీలు ఎలా గెలిచారు? శివుడు, రాముడి గురించి సీఎం బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. ప్రజలను అన్ని రకాలుగా విభజించే అలవాటు కాంగ్రెస్ పార్టీకే ఉంది. ప్రజలను ప్రాంతాల వారీగా విభజించి వైషమ్యాలు సృష్టించిన చరిత్ర ఆ పార్టీది. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం మాట్లాడారు.

తొలగించిన ఓట్లను చేర్చాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. చనిపోయిన వారి ఓట్లనూ చేర్చాలా?బంగ్లాదేశ్ ఓటర్లను తిరిగి చేర్చాలా? బెంగాల్ నుంచి లక్షల మంది బంగ్లాదేశ్‌కు వెళ్లిపోయారు. బెంగాల్, బిహార్‌లో ఓట్ల శాతం పెరగడానికి 'సర్' కారణం. దేశంలో బంగ్లాదేశ్ ఓటర్లను చేర్చి విధ్వంసం సృష్టించాలని కాంగ్రెస్ చూస్తోందా?తెలంగాణలో ప్రభుత్వం పోకుండా ఆ పార్టీ చూసుకోవాలి. ఓటమి కడుపు మంటతో కాంగ్రెస్, విపక్షాలు భాజపాతో పాటు ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తున్నాయి"అని కిషన్‌రెడ్డి అన్నారు.

# మల్లారం అభివృద్ధికి సీఎస్ఆర్ చేయూత

**- రక్షిత మంచినీటి ప్లాంట్, 40 సోలార్ లైట్ల కోసం కంపెనీ ప్రతినిధులకు సర్పంచ్ విజ్ఞప్తి**
**- రీన్యూ పవర్--కేపీఎంజీ బృందం గ్రామ పర్యటన**
**- గతంలో ఏర్పాటు చేసిన 10 సోలార్ లైట్ల పనితీరుపై సంతృప్తి**
**- పాఠశాలకు డిజిటల్ విద్యా పరికరాలు అందించాలని గ్రామ పంచాయతీ వినతి**



వేములవాడ అక్టోబర్ 01 (ప్రజాదివాస్)
వేములవాడ గ్రామీణ మండలంలోని మల్లారం గ్రామంలో రీన్యూ పవర్, వరంగల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు కేపీఎంజీ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ప్రతినిధుల బృందం పర్యటించి గ్రామంలోని మౌలిక సదుపాయాలను పరిశీలించింది. గతంలో కంపెనీ అందించిన సౌర శక్తి వీధి దీపాల పనితీరును సమీక్షించడంతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమైన సదుపాయాలపై గ్రామస్థులతో చర్చించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగం అర్పిత వీరరెడ్డి మాట్లాడుతూ, గతంలో కంపెనీ అందించిన 10 సోలార్ వీధి దీపాలు గ్రామంలో చీకటి సమస్యను తగ్గించడంలో ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు రక్షిత మంచినీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామంలోని కాలనీల్లో వెలుతురు సమస్య పరిష్కారానికి మరో 40 సోలార్ వీధి దీపాలను మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ విద్యాభివృద్ధి కోసం కంప్యూటర్లు, స్మార్ట్ టీవీలు, విద్యార్థులకు బెంచీలు అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన కుర్చీలు, బల్లలు సమకూర్చాలని కోరారు. సర్పంచ్, ఉపసర్పంచ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఊరడి మల్లయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రతినిధుల బృందం గ్రామంలో పర్యటించి మౌలిక సదుపాయాలను పరిశీలించింది. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కంపెనీ ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ చేసిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని, గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని ప్రతినిధుల బృందం హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో రీన్యూ మల్లారం పరిపాలనాధికారి శ్రీనివాస్, కేపీఎంజీ సలహాదారు పార్వతి, సార్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, సామాజిక బాధ్యత బృంద సభ్యులు రాజేష్, శ్రీనివాస్, సర్పంచ్ సంగం అర్పిత వీరరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఊరడి మల్లయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ హన్మాజిపేటలో స్పెషల్ గెస్ట్ ఎడ్యుకేటర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**- స్పెషల్ బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులకు అవకాశం: నెలకు రూ. 16,500 వేతనం**




వేములవాడ / అక్టోబర్ 01 (ప్రజాదివాస్)
పిఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం స్పెషల్ గెస్ట్ ఎడ్యుకేటర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీకాంత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ బీఈడీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3 నుండి అక్టోబర్ 10వ తేదీ వరకు హన్మాజిపేట పాఠశాలలో తమ దరఖాస్తులను అందజేయవచ్చని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 16,500 వేతనం అందించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులకు సంబంధించి ఇతర వివరాలు, పూర్తి సమాచారం కోసం పిఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ హన్మాజిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులను నేరుగా సంప్రదించవచ్చని ప్రకటనలో వెల్లడించారు.

# సీఎం సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు

**- ప్రజల స్పందనతో కొత్త ఉత్సాహం..**
**- సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తాం**
**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ / అక్టోబర్ 01 (ప్రజాదివాస్)
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం సిరిసిల్ల పట్టణంలో ఇందిరమ్మ చీరల బిల్లులు 141.48 కోట్లు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు పాలిస్టర్,మాక్స్ అసోసియేషన్, చేనేత వస్త్ర వ్యాపార, ఆసాముల సంఘం వారు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సిరిసిల్లలో ప్రజలు చూపిన స్పందన ప్రత్యేకంగా నిలిచిందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో సిరిసిల్ల చుట్టుపక్కల రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. వేములవాడ సాయిరక్షణ ప్రాంతం నుంచి కోదురుపాక వైపు వరకు రహదారులపై ట్రాఫిక్ నిలిచిపోయిందని, కొన్ని ప్రాంతాల్లో ఐదారు కిలోమీటర్ల నుంచి పది కిలోమీటర్ల మేర వాహనాల రద్దీ కనిపించిందని వివరించారు..తెలంగాణవ్యాప్తంగా సిరిసిల్ల సభపై ఆసక్తి నెలకొందని, ముఖ్యమంత్రి సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం తమకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు ముఖ్యమంత్రి సభకు హాజరయ్యారని ఆది శ్రీనివాస్ తెలిపారు. సభలో పాల్గొనడంతో పాటు ముఖ్యమంత్రి పాదయాత్రలో నడవాలనే ఆకాంక్షతో అనేకమంది అభిమానంతో తరలివచ్చారని పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు కామారెడ్డి, సిద్దిపేట, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలు, బాల్కొండ, వేములవాడ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..సభకు ప్రజలను ఆహ్వానించేందుకు గ్రామాల్లో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. సభకు వచ్చిన ప్రజలను తిరిగి వారి గ్రామాలకు క్షేమంగా చేర్చే వరకు బాధ్యతగా వ్యవహరించిన నాయకత్వాన్ని అభినందించారు. గ్రామస్థాయి నుంచి మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయడం వల్లే సభ విజయవంతమైందని పేర్కొన్నారు.

**నేతన్నలు, కార్మికుల సహకారం మరువలేనిది**

సిరిసిల్ల అంటేనే నేతన్నల కష్టం, శ్రమ, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ, ముఖ్యమంత్రి సభ విజయవంతానికి నేతన్నలు అందించిన సహకారం ప్రత్యేకమని ఆది శ్రీనివాస్ అన్నారు. పవర్‌లూమ్స్ సంఘాల ప్రతినిధులు, ఆసాముల సంఘం నాయకులు, కార్మికులు, యాజమాన్య ప్రతినిధులతో సమావేశమై సభకు సంబంధించిన ఏర్పాట్లు, సహకారంపై చర్చించినట్లు తెలిపారు..నేతన్నలు, కార్మికులు, సంఘాల ప్రతినిధులు చూపిన ఐక్యత, సహకారం సభ విజయవంతంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.

**అన్ని వర్గాల భాగస్వామ్యంతో విజయవంతం**

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, మహిళా సంఘాలు, యువత, నేతన్నలు, అధికారులు, అనధికారులు సభ కోసం శ్రమించారని ఆది శ్రీనివాస్ తెలిపారు. పట్టణ, జిల్లా కాంగ్రెస్ నాయకత్వం సమన్వయంతో పనిచేసిందని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి ముందుకు సాగారని అన్నారు. సభకు సుమారు లక్షన్నర మందిని ఆహ్వానించగా, అంతకంటే ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారని వారు పేర్కొన్నారు. ఈ స్పందన తమకు ప్రత్యక్షంగా కనిపించిందని, సభకు వచ్చిన ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో నాయకులు, కార్యకర్తలు చూపిన శ్రద్ధ అభినందనీయమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆది శ్రీనివాస్ అన్నారు. సభ విజయవంతంతో వచ్చిన ప్రోత్సాహాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, నేతన్నలు, కార్మికులు, రైతులు, ఇతర వర్గాల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు.
సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజల సహకారం, నాయకులు--కార్యకర్తల సమష్టి కృషితో రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి కోసం ముందుకు సాగుతామని ఆది శ్రీనివాస్ వెల్లడించారు.

# ప్రత్యేక అవసరాల విద్యార్థుల బోధనకు స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకం

**- జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలు - అక్టోబర్ 3 నుంచి 10 వరకు దరఖాస్తుల స్వీకరణ**
**- ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.16,500 వేతనం**



తేదీ: 01-10-2026

పత్రికా ప్రకటన

స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

జిల్లాలోని 10 పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం స్పెషల్ గెస్ట్ ఎడ్యుకేటర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ శ్రీరామ్ మొండయ్య గారు తెలిపారు. స్పెషల్ బీఈడీ చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3 నుండి 10వ తారీకు వరకు సంబంధిత పాఠశాలల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నెలకు రూ. 16,500 వేతనం ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్ ను సంప్రదించగలరు

| Slno | BLOCK NAME | SCHOOL NAME | PRINCIPAL/ HEADMASTER/HOS NAME | CONTACT DETAILS |
|---|---|---|---|---|
| 1 | GAMBHIRAOPETA | TSMS GAMBHIRAOPET | A SRILATHA | 9885130905 |
| 2 | MUSTABAD | TSMS MUSTHABAD | K KONDAL REDDY | 9441547391 |
| 3 | RUDRANGI | ZPHS RUDRANGI | K SAMMI REDDY | 7382327074 |
| 4 | SIRSILLA | ZPHS (G) SIRICILLA | L. SHARADA | 9491598623 |
| 5 | THANGALLAPALLE | TSWREIS BADDENAPALLY | D.PADMA | 9490577497 |
| 6 | THANGALLAPALLE | TSMS SIRICILLA | MAMILLA VITTAL | 9985920001 |
| 7 | VEMULAWADA | GOVT.HS VEMULAWADA | P. RAJARATHNAM | 9440346223 |
| 8 | VEMULAWADA | ZPHS (G) VEMULAWADA | B. BANNAJI | 9948335036 |
| 9 | VEMULAWADA (RURAL) | ZPHS HANMAJIPET | CH SRIKANH RAO | 9866063170 |
| 10 | YELLAREDDYPET | ZPHS R. BOPPAPUR | K.KISHTAREDDY | 9493109488 |

I/c. జిల్లా విద్యాశాఖాధికారి, రాజన్న సిరిసిల్ల జిల్లా..

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 1 (ప్రజాదివాస్)
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బోధించేందుకు స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) శ్రీరామ్ మొండయ్య తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3 నుంచి 10వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.16,500 వేతనం చెల్లించనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ నియామక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. అర్హతలు, ఎంపిక విధానం తదితర పూర్తి వివరాల కోసం సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని డీఈఓ సూచించారు.

# సబ్ జూనియర్ (అండర్-16) రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ధర్మారం విద్యార్థిని ఆర్. రిషిక ఎంపిక

**- ఈ నెల 2 నుంచి వేములవాడలో 36వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు**

వేములవాడ / అక్టోబర్ 01 (ప్రజాదివాస్)




36వ సబ్ జూనియర్ (అండర్-16) కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలకు కోనరావుపేట మండలం ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆర్. రిషిక ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దక్కించుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 2 నుంచి 5 వరకు జరిగే 36వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో రిషిక జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారిణి ఆర్. రిషికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మురళీ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయురాలు ముడికే రేణుక, ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను గుర్తించి తగిన ప్రోత్సాహం అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని అద్భుత విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే రకమైన ప్రతిభను కనబరిచి ధర్మారం గ్రామానికి, మండలంతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పటిష్టమైన భద్రతా ఏర్పాట్లతో గణేష్ నిమజ్జనం, సీఎం పర్యటన విజయవంతం.

**- జిల్లా ఎస్పీకి అభినందనలు తెలిపిన పోలీస్ అధికారుల సంఘం సభ్యులు.**



రాజన్న సిరిసిల్ల జిల్లా / అక్టోబర్ 01 (ప్రజాదివాస్)
జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన, గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆధ్వర్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ముందస్తు ప్రణాళికతో సమర్థవంతమైన బందోబస్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయం ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ నిమజ్జనం, ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్ ని జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, సమర్థవంతమైన విధుల నిర్వహణలో ఎస్పీ చూపిన నాయకత్వాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు గోపాల్ , ఉపాధ్యక్షులు ఎస్.ఐ వెంకట్రాజం, సెక్రటరీ నాగేశ్వరరావు,శ్రీనాథ్ రాజ్ , .ప్రకాష్, వేణు, తిరుపతి , మహేష్ పాల్గొన్నారు.

# దుబాయ్‌లో వట్టెంల యువకుడు గంగిపెల్లి వెంకటేష్ సూసైడ్..

# శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

- వెంకటేష్ భౌతికకాయం రప్పించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణ స్పందన
- ఇండియన్ ఎంబసీకి బండి సంజయ్ లేఖ: పార్థివదేహం త్వరితగతిన రప్పించాలని ఆదేశం
- బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మంత్రి దృష్టికి తీసుకెళ్లిన బీజేపీ నాయకుడు మంద రాజేందర్ గౌడ్

వేములవాడ / అక్టోబర్ 01 (ప్రజాదివాస్)

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన గంగిపెల్లి వెంకటేష్ ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లగా, బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ విషాద వార్త తెలియడంతో కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడి పార్థివ దేహాన్ని స్వగ్రామానికి రప్పించి, కుటుంబ సభ్యుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు సాయం చేయాలని కోరుతూ కుటుంబ సభ్యులు స్థానిక బీజేపీ నాయకుల సహాయం కోరారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన వట్టెంల గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు మంద రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ బృందం తక్షణమే స్పందించారు. మృతుడు గంగిపెల్లి వెంకటేష్ (పాస్‌పోర్ట్ నెం: ఔ9700669) పార్థివ దేహాన్ని త్వరితగతిన స్వదేశానికి రప్పించాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులతో కలిసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. బాధిత కుటుంబ సభ్యుల విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తక్షణమే స్పందించారు. దుబాయ్‌లోని భారత రాయబార




కార్యాలయానికి (ఇండియన్ ఎంబసీ/కాన్సులేట్) ప్రత్యేక లేఖ పంపిస్తూ, మృతదేహాన్ని భారతదేశానికి, స్వగ్రామానికి రప్పించడానికి అవసరమైన చట్టపరమైన అనుమతులు మరియు ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాలను నియమనిష్టలతో, ప్రశాంతంగా జరుపుకోవాలి

- డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- పాల్వంచ లోని పలు ప్రాంతాల్లో జరిగిన కర్ర పూజల్లో పాల్గొన్న త్వాల



ప్రజాదివాస్

అక్టోబర్ 11 వ తేదీ నుండి జరుపుకునే అమ్మవారి శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాలను నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పనులు ప్రారంభించడానికి నిర్వాహకులు కర్ర పూజ కార్యక్రమం నిర్వహించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని శివనగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ దుర్గాసేవా సమితి ఆధ్వర్యంలో, పాల్వంచ భజన మందిరం రామాలయం వద్ద జై దుర్గాభవాని ఆధ్వర్యంలో జరిగిన కర్ర పూజా కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ, దుర్గామాత పూజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటే ఎంతో మేలు జరుగుతుందన్నారు. అమ్మ దయ ఉంటే లోకానికంతటికీ శుభం అని కొత్వాల అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు కిరణ్, దేవరకట్ల శంకర్ రావు, దేవరకట్ల విజయలక్ష్మి, కార్పొరేటర్ సీరపు సుగుణ, నిర్వాహకులు సంతోష్‌రెడ్డి (బబ్లూ), చింతా నాగరాజు, ధన్ రాజ్, కేశబోయిన కోటేశ్వరరావు, చిప్పా పెద్దసత్యం, చిప్పా చిన్న సత్యం, గణేష్, బాలకృష్ణ, సాయికృష్ణ, చిప్పా పవన్ కళ్యాణ్, చిప్పా భార్గవ్, చిప్పా జంపన్న, యండి.యూనస్, బాబా, ఫయాజ్, చిలకా రాహుల్, వేణు, మనీశ్వర రావు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 190ను అమలు చేసి 317 బాధిత ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపాలి: TRTF జిల్లా నాయకులు

- ప్రాథమిక పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమించి, ఎస్జీటీ ఖాళీలను భర్తీ చేయాలి

ఇల్లంతాకుంట మండలం / అక్టోబర్ 01 (ప్రజాదివాస్)

జీవో 317 అమలు వల్ల తమ స్థానికతను కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత ఉపాధ్యాయుల విముక్తికి జీవో 190ను అమలు చేసి, తాత్కాలిక డిప్యూటేషన్ల ద్వారా వారిని సొంత జిల్లాలకు పంపించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టీఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీఆర్‌టీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారు మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించేందుకు జీవో 25ను వెంటనే సవరించాలని వారు కోరారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు తక్షణమే విద్యా వాలంటీర్లను నియమించాలని, అలాగే శాశ్వత ప్రాతిపదికన డీఎస్సీ నిర్వహించి ఎస్జీటీ ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. 70 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో కేవలం ఇద్దరే ఉపాధ్యాయులు ఉండటం వల్ల నాణ్యమైన విద్య అందించడం కష్టమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు



రెంటాల రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు పచ్చిమట్ల అనిల్ కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వెల్ది కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ల సరఫరా టెండర్‌పై ప్రీ-బిడ్ సమావేశం..

ప్రజాదివాస్



కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుడ్ల సరఫరా, కొనుగోలుకు సంబంధించి నిర్వహించనున్న టెండర్‌పై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి ఆధ్వర్యంలో ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించారు. టెండర్‌లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న బిడ్డర్లు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గుడ్ల సరఫరా, కొనుగోలుకు సంబంధించిన టెండర్ నిబంధనలు, అర్హతలు, షరతులు, విధివిధానాలు తదితర అంశాలను అధికారులు బిడ్డర్లకు వివరించారు. టెండర్ ప్రక్రియకు సంబంధించి బిడ్డర్లు అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. నిబంధనలు, మార్గదర్శకాలను పాటిస్తూ టెండర్ ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, జిల్లా సంక్షేమ అధికారులు, ఇతర సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, టెండర్‌లో పాల్గొనే ఆసక్తి ఉన్న బిడ్డర్లు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో చెక్కుల చెల్లింపులకు అడ్డంకులు లేకుండా ప్రభుత్వం కీలక ఆదేశాలు

- మంత్రి సీతక్క ఆదేశాలతో జిల్లా పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ..
- బిల్లుల చెల్లింపుల్లో సర్పంచ్ ఉప సర్పంచ్ల మధ్య పంచాయితీకి చెక్
- ఉప సర్పంచులపై ప్రభుత్వ కొరడా.. చెక్ పవర్ రద్దుకు ఆదేశాలు..

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో ఎలాంటి సహేతుక కారణం లేకుండా చెక్కులపై సంతకాలు చేయకుండా కాలయాపన చేసే ఉప సర్పంచులపై ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. నిధుల చెల్లింపుల్లో జాప్యం జరిగి పారిశుద్ధ్యం, తాగునీరు వంటి అత్యవసర సేవలతో పాటు అభివృద్ధి పనులు నిలిచిపోతుండటాన్ని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ కమిషనర్ డి.దివ్య గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 (సవరణ చట్టం 2/2025) సెక్షన్ 37 ప్రకారం ఉప సర్పంచులు తమకు దఖలుపడిన అధికారాలను దుర్వినియోగం చేస్తే చర్యలు తీసుకోవచ్చని కమిషనర్ స్పష్టం చేశారు...

## కలెక్టర్లకు ఇచ్చిన కీలక ఆదేశాలు..

గ్రామ పంచాయతీ ఖర్చులకు సంబంధించి బిల్లులు లేదా చెక్కులు సమర్పించిన ఏడు పనిదినాల్లోగా ఉప సర్పంచ్ సరైన కారణం లేకుండా సంతకం చేయకపోయినా, డిజిటల్ కీ (డిజిటల్ సంతకం) ఆమోదం తెలపకపోయినా ఆరోపణలపై కలెక్టర్ విచారణ జరిపించాలి. ఉప సర్పంచ్ ఉద్దేశపూర్వకంగానే నిరాకరించినట్లు విచారణలో తేలితే చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవడంతో



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE COMMISSIONER OF PANCHAYAT RAJ AND RURAL EMPLOYMENT,
D.NO.6-3-607, ANAND NAGAR COLONY, KHAIRATABAD, HYD-500004

Memo No. CPRRE-D1/GPAD/10/2026 Dated: 01.10.2026.

Immediate attention of all the District Collectors (PW) in the State is invited to the subject cited. They are informed that certain instances have come to the notice that some Upa-Sarpanchas are not signing on the cheques of Gram Panchayats without any valid reasons. The delay in making payments is adversely affecting the delivery of essential services like maintenance of sanitation, drinking water and execution of developmental works.

In this connection all the District Collectors (PW) are further informed that as per Section 37 of Telangana Panchayat Raj Act, 2018, as amended by Act 2 of 2025, the Upa-Sarpanch is liable for action if he/she abuses powers vested with the Upa-Sarpanch.

In view of the above, the following instructions are issued with immediate effect:

i. If there are allegations that the Upa-Sarpanch refuses to sign on the cheques or approve the expenditure with his Digital Signature Key without valid reasons within seven working days from the date of submission to him, the District Collector shall cause an inquiry.

ii. If it is proved that the Upa-Sarpanch has refused to sign the cheques or approved the expenditure with his Digital Signature Key without any valid reason, the District Collector shall take appropriate action as per Telangana Panchayat Raj Act, 2018 and assign the cheques drawing power to another statutory authority (i.e. Panchayat Secretary/MPO/MPDO etc).

Therefore, all the District Collectors (PW) in the State are requested to take necessary action in the matter.

Sd/- D.Divya
Commissioner, PR&RE

To
All the District Collectors (PW) in the State.
All the Addl.District Collectors (LBs) in the State.
All the District Panchayat Officers in the State.
All the Chief Executive Officers of ZPPs in the State.
Copy submitted to the Special Chief Secretary to the Govt., PR&RD Department, Telangana Secretariat, Hyderabad.

// Attested //

Dy. Commissioner, PR&RE (Pts)

పాటు, చెక్ పవర్ అధికారాలను పంచాయతీ కార్యదర్శి, ఎంపీవో లేదా ఎంపీడీవో వంటి ఇతర చట్టబద్ధమైన అధికారులకు బదిలీ చేయాలి.

# గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పెయింటింగ్

ప్రజాదివాస్




కాటాపురం గ్రామంలో అక్టోబర్ 2న నిర్వహించనున్న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్దారు. గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పెయింటింగ్ వేయించాల్సిన అవసరాన్ని గుర్తించిన కాటాపురం గ్రామ సర్పంచ్ శ్రీ దిడ్డి మోహన్ రావు గారు స్వయంగా పెయింటింగ్‌ను కొనుగోలు చేసి విగ్రహానికి వేయించారు .జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామంలోని గాంధీ విగ్రహాన్ని శుభ్రపరిచి, రంగులు వేయించి అందంగా తీర్చిదిద్దడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గండు బిక్షపతి, సయ్యద్ హుస్సేన్, ముత్తినేని లక్ష్మయ్య, కూచన సురేష్, పల్నాటి నరేష్, తోట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే.

రాజన్న సిరిసిల్ల జిల్లా / అక్టోబర్ 01 ప్రజాదివాస్



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

ప్రజా దివాస్ TGTEL/25/A0827 తెలుగు దినపత్రిక 02-10-2026

# గణేష్ నిమజ్జన మహోత్సవం ప్రశాంతంగా పూర్తి..

**-కామారెడ్డి జిల్లా ప్రజల భక్తి, ఐక్యత, సహకారానికి నిదర్శనం**

ప్రజాదివాస్



కామారెడ్డి జిల్లా ప్రజలు దృఢ సంకల్పంతో అనుకున్నది సాధిస్తారనడానికి గణేష్ నిమజ్జన మహోత్సవం నిదర్శనంగా నిలిచిందని జిల్లా పోలీస్ శాఖ పేర్కొంది. భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించిన నిమజ్జన వేడుకల్లో డప్పుల దరువులు, డోలు వాయిద్యాలు, బ్యాండ్ మేళాల నడుమ భక్తులు గణనాథుడిని ఘనంగా సాగనంపారు.జిల్లావ్యాప్తంగా సుమారు 4,000కు పైగా గణపతి విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా పూర్తయింది. ఈ వేడుకల ద్వారా సుమారు 8,000 మంది డప్పు, డోలు, ఇతర వాయిద్య కళాకారులకు ఉపాధి లభించడం విశేషమని పోలీస్ శాఖ తెలిపింది.కామారెడ్డి జిల్లా ప్రజల భక్తి, ఐక్యత, సహకారంతో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా పోలీస్ శాఖ పేర్కొంది. మహోత్సవాన్ని విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు, గణేష్ మండలి నిర్వాహకులకు, వాయిద్య కళాకారులకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన షబ్బీర్ అలీ..



ప్రజాదివాస్

కామారెడ్డి పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో, అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన వారి కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ గురువారం పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిట్టి మెల్ల విష్ణు తల్లి ఇటీవల అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని షబ్బీర్ అలీ పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఘటనపై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం కామారెడ్డి--సిరిసిల్ల రోడ్డులోని క్లాసిక్ ఫంక్షన్ హాల్ యజమాని నవాబు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామ్మోహన్ తల్లి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాద సమయంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం తన బాధ్యత అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# గర్గుల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**-రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

ప్రజాదివాస్

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. షెడ్లు, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులకు కొనుగోలు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేలా సన్న రకం ధాన్యం



నాణ్యతా ప్రమాణాలు, కొనుగోలు విధానం, ఫిర్యాదుల పరిష్కారానికి సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లతో కూడిన ఫ్లెక్సీలను కేంద్రాల వద్ద స్పష్టంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం 48 గంటల్లోపు వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన పరికరాలు, మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి కొనుగోలు ప్రక్రియ, నాణ్యతా ప్రమాణాలు, ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై ఇప్పటికే శిక్షణ అందించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.రైతులు ప్రభుత్వ నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని శుభ్రపరిచి, తేమ లేకుండా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా యంత్రాంగం కోరింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ హిమబిందు, ఎంపీడీవో హెప్సిబా రాణి, కామారెడ్డి సింగరేణి చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ చింతల దివ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కంటి సమస్యలకు ఉచిత వైద్య సేవలు..

**-46 మంది విద్యార్థులకు ప్రత్యేక చికిత్సలు, శస్త్రచికిత్సలకు ఏర్పాట్లు**

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన కంటి పరీక్షల్లో గుర్తించిన సమస్యలకు ఉచితంగా ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం దోమకొండ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.పాఠశాలల్లో నిర్వహించిన కంటి పరీక్షల్లో మెల్లకన్ను, కంటి రెప్ప మూతపడటం తదితర సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించారు. హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య నిపుణుల సహకారంతో ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, 46 మంది విద్యార్థులను ప్రత్యేక వైద్య చికిత్సలు, అవసరమైన శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థులను హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించేందుకు ఉచిత రవాణా సదుపాయం కల్పించడంతో పాటు, అవసరమైన వైద్య చికిత్సలు, శస్త్రచికిత్సలను ఉచితంగా అందించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. సాధారణంగా రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఖర్చయ్యే ఈ వైద్య సేవలను విద్యార్థులకు ఉచితంగా అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు నిర్వహిస్తున్న కంటి పరీక్షలు, అందుతున్న వైద్య సేవలు, అవసరమైన శస్త్రచికిత్సల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి, భవిష్యత్ దృష్టి సామర్థ్యానికి మేలు జరుగుతుందని తెలిపారు. పాఠశాల స్థాయిలో కంటి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు మెరుగైన వైద్య



సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు ఉచితంగా ప్రత్యేక వైద్య సేవలు, శస్త్రచికిత్సలు అందించేందుకు సహకరిస్తున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య బృందాన్ని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత..

**-అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం**

ప్రజాదివాస్

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో గురువారం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో వృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి నాగరాణి ముఖ్య అతిథిగా హాజరై వృద్ధుల హక్కులు, న్యాయ సహాయ సేవలు, వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, అవసరమైనప్పుడు అందుబాటులో ఉన్న న్యాయ సహాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు, సమాజం వృద్ధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ వై.వి. గిరి మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, సేవలను వివరించారు. వృద్ధులకు ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.210 మంది వృద్ధ మహిళలకు కంటి పరీక్షలు కార్యక్రమంలో భాగంగా 210 మంది వృద్ధ మహిళా సంఘాల సభ్యులకు కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి కళ్లజోళ్లు, వైద్యుల సూచన మేరకు మందులు అందజేశారు. వృద్ధుల ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.అనంతరం సెర్ప్ పీడబ్ల్యూడీ విభాగం రూపొందించిన పీపీటీ ద్వారా వృద్ధులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సేవలు, సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు, హక్కులపై వివరించారు.కార్యక్రమంలో ట్రైనీ సబ్ కలెక్టర్ రవితేజ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వెంకటస్వామి, సఖి కోఆర్డినేటర్ కవిత, ఎన్‌జీవో సహారా ప్రతినిధి సాహిత్ గౌడ్,



లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లా సమాఖ్య ఓబీలు గోదావరి, లక్ష్మి, శాంత, కంటి వైద్య నిపుణులు డా. లింబాద్రి తదితరులు పాల్గొన్నారు. సెర్ప్ ప్రత్యేక అధికారి సునీల్ రెడ్డి మార్గదర్శకత్వం అందించగా, డీఆర్‌డీఏ తరపున అదనపు డీఆర్‌డీఓ విజయలక్ష్మి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.వృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి విలువైన సంపదని, వారి గౌరవం, ఆరోగ్యం, భద్రత, హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన షబ్బీర్ అలీ..

ప్రజాదివాస్

కామారెడ్డి పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పట్టణానికి చెందిన విత్తనాల వ్యాపారి కాజా అలీ సతీమణి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లిన షబ్బీర్ అలీ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అదేవిధంగా సియాసత్ పత్రిక రిపోర్టర్ మహమ్మద్ జావిద్ తల్లి మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోస్థైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం తన బాధ్యత అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# "జనం బిడ్డ" కు జన్మదిన శుభాకాంక్షలు....!

**- ప్రజల మనిషిగా, నిరంతరం జనం కోసం కష్టపడే నాయకుడు..!**

ప్రజాదివాస్
గజ్వేల్ : జగదేవపూర్ పేరెత్తితే గుర్తుకొచ్చే రాజకీయ నాయకుడు కంచర్ల స్వామి.... ఆయనంటే కొందరికి ప్రాణం...మరికొందరికి ఆశ..శ్వాస. ప్రజల కోసం కష్ట పడటం, పదవుల కోసం కాకుండా నమ్మిన సిద్ధాంతం కోసం, ఇచ్చిన మాటను నిలుపుకోవడం కోసం ఆయన పడిన కష్టం నచ్చిందని అభిమానులు చెప్తారు..

**'స్వామి ' ప్రస్థానం. .....!!**

పేరు : కంచర్ల స్వామి తల్లి/తండ్రి : సత్తమ్మ – అంజయ్య గ్రామం : తిగుల్ నర్సాపూర్ మండలం : జగదేవపూర్ జిల్లా : సిద్దిపేట సాధారణ వ్యవసాయ కుటుంబం లో పుట్టిన వ్యక్తి, ఉన్నత చదులు చదువుకున్నప్పటికి ప్రజా సేవ చేయాలనే లక్ష్యం తో టీ అర్ ఎస్ లో సామాన్య కార్య కర్తగా రాజకీయ జీవితం ప్రారంభించి ప్రజా సేవ కోసం అనునిత్యం ప్రజల్లో. .....!!! టి అర్ ఎస్ లో తొలుత సామాన్య కార్యకర్త గా.....!! తొలుతా టి ఆర్ ఎస్ లో సామాన్య కార్యకర్త గా గ్రామంలో అందరితో కలుపుగోలుగా వుంటూ ఆక్టివ్ మెంబెర్ గా మంచి పేరు సంపాదించుకున్నాడు. తరువాత గ్రామ అధ్యక్షుడిగా ...!! టి అర్ ఎస్ లో యాక్టీవ్ గా వర్క్ చేయడం వల్ల గ్రామం లో ఉప సర్పంచ్, గా తన సేవలను కొనసాగిస్తూ,మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు, మచ్చ లేని నాయకునిగా, .....!! పది సంవత్సరాల నుండి రాజకీయాలలో ఉన్న మచ్చ లేని నాయకునిగా అందరిని కలుపుకొని పోయే మృదు స్వభావిగా పార్టీలకు అతీతంగా అందరు ఇష్టపడే నాయకునిగా మంచి గుర్తింపు. యువతకు ఆదర్శంగా,...!! మండలంలోని యువతకు ఆదర్శనంగా ప్రజా సేవ చేయాలనే స్ఫూర్తిని కలిగిస్తూ ఒక తమ్ముడిలా అన్న గా గుర్తింపు. వ్యవసాయదారునిగా, ...!!నిత్యం ప్రజా సేవలో ఉన్నా తన వ్యవసాయం తానే చేసుకుంటూ గ్రామం లో ఆదర్శంగా నిలుస్తున్నారు, ప్రస్తుతం మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గా.....!!ప్రస్తుతం తెరాస లో క్రియశిలక నాయకునిగా మండల ఉప సర్పంచ్ అధ్యక్షుడిగా సేవాలాందిస్తున్నారు.యువ నాయకత్వానికి నిలువెత్తు రూపం.. సమస్యల పరిష్కారమే శ్వాసగా కంచర్ల స్వామి ప్రస్థానం..!రాజకీయాల్లో యువత పాత్ర పెరిగినప్పుడే సమాజంలో ఆశించిన మార్పు వస్తుంది. ఆ మార్పును క్షేత్రస్థాయి నుంచి చూపిస్తూ, తన సేవా నిరతితో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న అభ్యుదయ యువ నాయకుడు కంచర్ల స్వామి. తీగుల్ నర్సాపూర్ గ్రామ ప్రజల ముద్దుబిడ్డ గ్రామ ఉపసర్పంచ్‌గా ప్రస్థానం ప్రారంభించిన ఆయన, నేడు జగదేవపూర్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎదిగి, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

**నమ్మకమే పెట్టుబడిగా.. చిన్న వయసులోనే పెద్ద బాధ్యత..!**

గ్రామాల్లో ప్రజా సమస్యలపై అవగాహన, వాటిని పరిష్కరించాలనే తపన కంచర్ల స్వామిని రాజకీయాల వైపు నడిపించాయి. నిరంతరం ప్రజల్లో ఉంటూ, వారి కష్టసుఖాలను పంచుకుంటూ తీగుల్ నర్సాపూర్ గ్రామస్తుల నమ్మకాన్ని గెలుచుకున్నారు. ఆ నమ్మకమే ఆయనను ఉపసర్పంచ్‌గా నిలబెట్టింది. పదవి కేవలం అధికారం కాదు, అదొక బాధ్యత అని నమ్మిన స్వామి.. గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు.మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక – తిరుగులేని నాయకత్వం..!స్వామి నాయకత్వ పటిమ, అందరినీ కలుపుకుపోయే తత్వం కేవలం సొంత గ్రామానికే పరిమితం కాలేదు. జగదేవపూర్ మండల పరిధిలోని ఉపసర్పంచ్‌లందరికీ ఒక భరోసాగా మారారు. ఫలితంగా, జగదేవపూర్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు ఆయనపై ఉంచిన నమ్మకం, స్వామి సంపాదించుకున్న విశ్వసనీయతకు నిదర్శనం.



**ఇచ్చిన మాటకు కట్టుబడి.. సమస్యల పోరాటమే లక్ష్యంగా:**

"నన్ను నమ్మి ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాను" అని ప్రకటించిన కంచర్ల స్వామి, ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు. మండలంలోని ఉపసర్పంచ్‌లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, నిధుల కొరత ఉన్నా లేదా స్థానిక పాలనలో ఇబ్బందులు వచ్చినా.. తాను ముందుండి అధికారులతో, ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన ఇచ్చిన హామీ ప్రజాప్రతినిధుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**సమర్థవంతమైన పాలన – భవిష్యత్ ఆశాకిరణం:**

చిన్న వయసులోనే మండల స్థాయి ఫోరం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, ప్రజాప్రతినిధుల హక్కుల కోసం, గ్రామాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న కంచర్ల స్వామి వంటి యువ నాయకులు నేటి సమాజానికి ఎంతో అవసరం. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. జగదేవపూర్ మండల అభివృద్ధిలో కంచర్ల స్వామి నాయకత్వం ఒక మైలురాయిగా నిలుస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు...!

# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాతలకు ఘన సన్మానం..

**-రక్తదాతల సేవలు అభినందనీయం: డీఎస్పీ మధుసూదన్**



ప్రజాదివాస్
జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిస్వార్థంగా రక్తదానం చేస్తున్న రక్తదాతలను ఘనంగా సన్మానించారు. కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు రక్తదాతలను సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా లక్కబత్తిని రవికుమార్ (దోమకొండ), ఎండీ వాజిద్ (ఏఆర్ కానిస్టేబుల్), బద్దం నిశాంత్ రెడ్డి (భిక్కనూరు), ఎండీ జమీల్ అహ్మద్, పర్ష వెంకటరమణలను సన్మానించారు.డీఎస్పీ మధుసూదన్ మాట్లాడుతూ.. రక్తదాతలు ప్రాణదాతలని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి కోసం ఎంత దూరమైనా వెళ్లి రక్తదానం చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. గత 20 సంవత్సరాలుగా డాక్టర్ బాలు ఆధ్వర్యంలో కొనసాగుతున్న రక్తదాన సేవలను ఆయన అభినందించారు.డాక్టర్ బాలు మాట్లాడుతూ.2007 నుంచి కామారెడ్డి కేంద్రంగా రక్తదాన కార్యక్రమాలను ప్రారంభించి, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తాన్ని అందిస్తున్నామని తెలిపారు. 20 సంవత్సరాల కాలంలో వేలాది యూనిట్ల రక్తాన్ని సేకరించి, తలసేమియా బాధిత చిన్నారుల కోసం సుమారు 6 వేల యూనిట్ల రక్తాన్ని అందించినట్లు తెలిపారు. స్వచ్ఛంద రక్తదాతల సహకారంతో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న రక్తదాతలను అభినందించడం సమాజం బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహం అధ్యక్షులు ఎండీ జమీల్ అహ్మద్, తెలంగాణ ఫార్మా కౌన్సిల్ సభ్యులు, ఐవీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి, రెడ్‌క్రాస్ జిల్లా సభ్యులు కుసుమ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, సలహాదారు జలిగామ శ్రీకాంత్, రెడ్‌క్రాస్ సభ్యులు, రక్తదాతలు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులు ఆపాలి**
**- టీజేఎంయూ మహాసభను జయప్రదం చేయాలి**
**- సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి**

ప్రజాదివాస్
ములకలపల్లి : ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా కీలక పాత్ర పోషిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులు, వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) ఆధ్వర్యంలో అక్టోబర్ 8న అశ్వారావుపేటలో జరగనున్న నియోజకవర్గ ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. గురువారం మూకమామిడిలో టీజేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి ఉదయ రాఘవేంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ కరపత్రాన్ని ఆవిష్కరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. ఎండనక, వాననక అహోరాత్రులు శ్రమిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టుల సేవలు అభినందనీయమన్నారు. సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు వృత్తిపరమైన



భద్రత, ఆరోగ్య భద్రత, ఇళ్ల స్థలాలు వంటి కనీస సౌకర్యాలు అందకపోవడం బాధాకరమన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా రాస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులు, దాడులు, అక్రమ కేసులు, వేధింపులు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షులు ఇనపనూరి ప్రభాకర్ నాయకత్వంలో జర్నలిస్టుల హక్కుల కోసం కొనసాగుతున్న ఉద్యమానికి తమ తరపున పూర్తి మద్దతు ఉంటుందని కోర్సా ఆదిలక్ష్మి తెలిపారు. 10 ప్రధాన డిమాండ్ల సాధన కోసం మహాసభ అక్టోబర్ 8న అశ్వారావుపేటలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ వేదికగా టీజేఎంయూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రథమ మహాసభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఐక్యంగా తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.వర్కింగ్ జర్నలిస్టుల హక్కులు, వృత్తి భద్రత తదితర అంశాలతో కూడిన 10 ప్రధాన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభను విజయవంతం చేయడం ద్వారా జర్నలిస్టుల ఐక్యతను చాటాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ నాయకులు, నియోజకవర్గ పాత్రికేయులు ఎన్. సుబ్బారావు, రాములు, పి సత్యనారాయణ, ఎన్. హనుమంత్, మండల నాయకులు, పాత్రికేయులు గంట వెంకటేశ్వర్లు, ఈసం విజయ్, గద్దం వెంకటేష్, శేషు, రవిచంద్, రాము, నరసింహారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దామన్న ఆశయాలే మా బాట కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

**- మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తా**
**- దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**



ప్రజాదివాస్
మాజీ మంత్రివర్యులు స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ, స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారితో తనకు 40 సంవత్సరాలకు పైగా అనుబంధం ఉందని తెలిపారు. దామన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా దామన్న ముందుండి అండగా నిలిచేవారని, తన రాజకీయ జీవితంలో తుంగతుర్తినియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా తీర్చిదిద్దారని కొనియాడారు.దామోదర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని వేణారెడ్డి గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ దామోదర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**- వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**



ప్రజాదివాస్
స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపల్లి గూడెం నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యారా కొమురెల్లి ఆధ్వర్యంలో సుమారు 20మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హన్మకొండ కనకదుర్గ కాలనిలోని నివాసంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకం పేద ప్రజలకు ఉపయోగపడుతుందని అనడానికి కాంగ్రెస్ పార్టీలోకి జరుగుతున్న చేరికలే నిదర్శనమని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు మనందరం కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొమ్మగాళ్ల పెత్రు, యార్ల మహిపాల్, చిన్నోజు జీవన్, కూసరాజు, అనుముల అనిల్, అనుముల అశోక్, బొమ్మగాళ్ల అఖిల్, బొమ్మగాళ్ల సురేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రతతో కూడిన వేతనాలు మంజూరి చేయాలి.

**ఆబాద్ పార్టీ అద్యక్షుడు హస్సన్**



ప్రజాదివాస్
తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అనేక సంవత్సరాలుగా గెస్ట్ లెక్చరర్లు అంకితభావంతో విద్యార్థులకు బోధిస్తూ, కళాశాలల విద్యా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే దీర్ఘకాలంగా సేవలందిస్తున్నప్పటికీ గెస్ట్ లెక్చరర్లు ఉద్యోగ భద్రత, వేతనాలు, సేవాకాలం, సెలవులు మరియు ఇతర సేవా ప్రయోజనాల విషయంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెస్ట్ ఫ్యాకల్టీ పారితోషికాన్ని నెలకు ?52,000కు పెంచుతామని హామీ ఇచ్చింది. అదే మేనిఫెస్టోలో విద్యాసంస్థల్లో ఖాళీ సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తామని కూడా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గెస్ట్ లెక్చరర్ల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిశీలించి అమలు చేయాలని ఆబాద్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

**మా ప్రధాన డిమాండ్లు**

1. 52,000 నెలవారీ పారితోషికం అమలు 2023 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెస్ట్ లెక్చరర్లకు నెలకు ?52,000 పారితోషికాన్ని వెంటనే అమలు చేయాలి. 2. 12 నెలల వేతనం గెస్ట్ లెక్చరర్లు విద్యా సంవత్సరానికి మాత్రమే కాకుండా ఏడాది పొడవునా విద్యార్థులకు, కళాశాలలకు సంబంధించిన విద్యా కార్యక్రమాల్లో సేవలందిస్తున్నందున 12 నెలలకు వేతనం చెల్లించే విధానం అమలు చేయాలి. 3. ఆటో-రిన్యూవల్ విధానం ఏళ్లుగా అదే కళాశాలలో అర్హతతో, ఎలాంటి ప్రతికూల రికార్డు లేకుండా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల సేవలను ప్రతి సంవత్సరం కొత్త నోటిఫికేషన్ ద్వారా నిలిపివేసే విధానాన్ని తొలగించి ఆటో-రిన్యూవల్ విధానం అమలు చేయాలి. 4. ఉద్యోగ భద్రత దీర్ఘకాలంగా సేవలందిస్తున్న అర్హులైన గెస్ట్ లెక్చరర్లకు తగిన ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని రూపొందించాలి. 5. ఖాళీ రెగ్యులర్ పోస్టుల భర్తీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న రెగ్యులర్ అధ్యాపక పోస్టులను పాత పద్ధతిలో భర్తీ చేయాలి. అయితే దీర్ఘకాలంగా సేవలందిస్తున్న గెస్ట్ లెక్చరర్ల అర్హతలు, అనుభవం మరియు సేవా కాలాన్ని నిబంధనలకు అనుగుణంగా తగిన విధంగా పరిగణనలోకి తీసుకోవాలి. 6. వేతనాలు సకాలంలో చెల్లింపు గెస్ట్ లెక్చరర్లకు నెలల తరబడి వేతనాలు ఆలస్యం కాకుండా ప్రతి నెలా నిర్ణీత తేదీలో వేతనాలు చెల్లించే విధానం ఏర్పాటు చేయాలి. 12 నెలల జీతం కన్సలిడేట్ పే ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలి 7. సేవా ప్రయోజనాలు అర్హత మేరకు వైద్య సెలవులు, ప్రసూతి సెలవులు మరియు ఇతర అవసరమైన కనీస సేవా ప్రయోజనాలను కల్పించాలి. 8. సేవా కాలానికి గుర్తింపు 5, 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలంగా సేవలందిస్తున్న గెస్ట్ లెక్చరర్ల సేవా అనుభవాన్ని అధికారికంగా పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్ నియామకాల్లో నిబంధనలకు అనుగుణంగా తగిన ప్రాధాన్యత కల్పించాలి.

**కాలపరిమితితో కూడిన హామీకై డిమాండ్**

పై డిమాండ్లపై ప్రభుత్వం 30 రోజుల్లో ప్రాథమిక నిర్ణయం, 60 రోజుల్లో వేతనాలు మరియు సేవా విధానంపై స్పష్టమైన ఉత్తర్వులు, 90 రోజుల్లో ఉద్యోగ భద్రత, ఆటో-రిన్యూవల్ మరియు దీర్ఘకాలిక సేవా విధానంపై కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని గెస్ట్ లెక్చరర్ల సమస్యలను కేవలం హామీలుగా కాకుండా నిర్దిష్ట కాలపరిమితిలో అమలు చేసే విధంగా లిఖితపూర్వక కార్యాచరణ హామీ ఇవ్వాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నిరంతరం సేవలందిస్తున్న గెస్ట్ లెక్చరర్ల న్యాయమైన డిమాండ్లను మానవతా దృక్పథంతో పరిశీలించి, త్వరితగతిన సానుకూల

# దామోదర్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలి

**- ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి**
**- 11వ వార్డు రాయిని గూడెం లో విద్యార్థులకు అన్నదానం**

ప్రజాదివాస్
దివంగత నాయకులు, మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని 11వ వార్డు



రాయినిగూడెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీసీ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఎడ్ల గంగభవాని వీరమల్లు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది హాజరయ్యారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు అన్నవితరణ చేశారు. సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ దామోదర్ రెడ్డి గారు ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగానిలిచిపోయారని, ఆయన ఆశయాలు, ప్రజా సేవా స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాచారెడ్డిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**-రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి: మహమ్మద్ అలీ షబ్బీర్**



ప్రజాదివాస్
కామారెడ్డి నియోజకవర్గంలోని మాచారెడ్డి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులకు, సంబంధిత సిబ్బందికి సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, కొనుగోలు, చెల్లింపుల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి సొసైటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నౌసిలాల్, మాచారెడ్డి గ్రామ సర్పంచ్ సంతోష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు శ్రీధర్ రావు, ఆనంద్ రెడ్డి, లఖ్య నాయక్, నవీన్ రెడ్డి, వెంకట్ రాజు, పంతం స్వామి, వెంకట్ రెడ్డి, పీట్ల శ్రీనివాస్, సులోచన, లడ్డు, సర్పంచులు వినోద్ ప్రభాకర్, అనిల్, శంకర్ నాయక్, రాంచంద్రం, ఉపసర్పంచ్ రాజు, బన్సీలాల్, రాజిరెడ్డి, అజీజ్, సహకార సంఘం ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని పరామర్శించిన బీసీ ఉద్యమ నాయకులు వట్టే జానయ్య యాదవ్

ప్రజాదివాస్
సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లగడ్డ కు చెందిన యేలుగూరి రవి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీసీ ఉద్యమ నాయకులు వట్టే జానయ్య యాదవ్ వారి



కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఏర్పుల రాజు, ఉప్పునూతల కోటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక ల సమస్యలు వెంటనే ప్రభుత్వం అధికారులు పరిష్కారం చేయాలని సిఐటియు గౌరవ సలహాదారులు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్

ప్రజాదివాస్
గురువారం 1న సారపాక సిఐటియు కార్యాలయంలో ఎస్.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ అనేది లేకుండా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్న పరిస్థితి ఉంది కానీ దానివల్ల కార్మికులకు రావలసిన ఇన్సూరెన్స్ జాప్యం జరుగుతుందని అట్లనే కొత్తగా పెట్టుకునే వారికి త్వరగా రెన్యువల్ చేయట్లేదని గతంలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డు తీసుకున్న వారి రెన్యువల్ కావట్లేదని అప్డేట్ కాలేదని భద్రాచలం మణుగూరు కార్మికుల్ని తిప్పుతూ మళ్లీ కొత్తవి పెట్టుకోండి అనే చెప్పటం వల్ల కార్మిక కుటుంబాలకు రావాల్సిన డెలివరీ పెళ్లిళ్లకి మరణించిన వారికి రాకుండా పోయే పరిస్థితి కనపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు పరిష్కారం జరగట్లేదని సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం అధికారులు చేయాలని కోరారు అంతేకాదు అనేకమైన నిబంధనల తోటి కొత్తగా ఇన్సూరెన్స్ చేపిచ్చు కోకుండా ఆటంకం పరుస్తున్న పరిస్థితి కూడా కనపడుతుందని అన్నారు చిన్నచిన్న సమస్యలు ఉన్నంత మాత్రాన కార్మికుడి కుటుంబానికి రావలసిన బెనిఫిట్స్ రాకుండా ఆపు చేస్తున్నారని అన్నారు ఇది ఇట్లాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన భవన నిర్మాణ కార్మికులు సిఐటియు



ఆధ్వర్యంలో చేయాల్సిన అవసరం వస్తుందని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తోట మల్లయ్య, రమణయ్య, ఓర్సు పండు, నూనె వెంకన్న ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు